పెండ్లి ముందు, తర్వాత

Dr. RAI
(GOVT REGD.)
రాయ్ మెడికల్ హాల్
ESTD (1950)
విజయవాడ-3. Ph: 74658

ప్రఖ్యాతి చెందిన!
ఖటావ్ మిల్లు వారి
★100% పాలియస్టర్ చీరలు
★ఫుల్‌వాయిల్, ఆఫ్‌వాయిల్ చీరలు
★షర్టింగులు, గ్లాసుకో ధోవతులు
★డ్రస్ మెటీరియల్సు, 2x2 రూబియాలాన్సు
★స్కూలు యూనిఫారంలు ... వగైరాలు
విజయ షో రూమ్
ప్రత్యేక ఖటావ్ మిల్లు వస్త్రముల షోరూమ్
U.D. హాస్పటల్ రోడ్డు
గవర్నరుపేట ... విజయవాడ-2

తెల్లని మెరిసే పళ్లకోసం
జెమిని
పళ్లపొడి వాడండి


స్టాకిస్టులు
కావలెను
GEMINI CHEMICAL PRODUCTS
P.B No. 7 MACHILIPATNAM 521001
PHONE 877

శ్రీకాంత శర్మగారింటిలో పెళ్ళిచూపులకు అంతా సిద్ధం చేసారు. కుమారి వత్సల కంజీవరం పట్టుచీర కట్టుకుంది. మొగలి రేకుల జడ అల్లుకుంది. మెడలో ఒంటిపేట గొలుసు, చెవులకు జూంకాలు, ఒకచేతికి రెండు బంగారుగాజులు, వేరేచేతికి లేడీస్ రిష్టువాచి పెట్టుకుంది. కూతురికి ఈ ముస్తాబంతా వసుంధరే చేసింది. పొరిగింటి కామాక్షమ్మ గారు రాబోయే పెళ్ళివారికోసం కాఫీ ఫలహారాలు ఏర్పాటు చేస్తున్నారు. వత్సలా, ఆమె స్నేహితురాళ్ళు నిర్మల, శోభా గదిలో కూర్చొని మాటాడుకుంటున్నారు.

అన్నిపనులు సవ్యంగా ముగించుకొని వసుంధర ముందు హాలులోనికి వచ్చింది. శర్మగారు రాబోయె పెళ్ళివారికోసం నిరీక్షిస్తున్నారు. వసుంధర వీధిగుమ్మంవరకు వెళ్ళి వచ్చింది. గడియారం మూడు గంటలు చూపిస్తున్నాది

శర్మగారు తాశీల్దారుగా పని చేస్తున్నారు. మంచి పరపతిగల ఉద్యోగంలో ఉన్నా నీతి నిజాయితీలకు, ఆదర్శాలకు కట్టుబడి వుండడంవలన 'మంచి మనిషి' అన్న పేరు తప్పించి మరో ఆస్తిపాస్తులను గడించలేక పోయారు.

ఒక్కగానొక్క కూతురు, ఇద్దరు కొడుకులు. పెద్దవాడు ఎం. ఎస్ సి పాసై కాన్పూరులో ఉద్యోగం చేస్తున్నాడు. రెండోవాడు లెక్కల గ్రూపులో ఇంటరు చదువుతున్నాడు. ఇరవై మూడు సంవత్సరాల వత్సల బి. ఏ. అనిపించుకుంది కుట్లూ, అల్లికల్లో ప్రావీణ్యం ఉంది. తల్లి పోలిక రావడంతో తెల్లగా వుంటుంది అందచందాలకు లోటు లేదు కుందనం బొమ్మలాగ వుంటుంది. వత్సల పెళ్ళి కాకపోతుందన్న దిగులు ఆ తల్లిదండ్రులలో ఎంతమాత్రం లేదు. శర్మగారు ఆదర్శవాది కావడంవలన కట్నాల ప్రసక్తి అంటే ఇష్టపడకపోయినా, ఈనాడు మార్కెట్టులో పెళ్ళికొడుకుల ధరలెరిగి, కుమార్తెకు తగిన సంబంధం కుదిరితే వారు కోరిన కట్నం యివ్వడానికి సంసిద్ధంగానే వున్నారు. తన ఆదర్శాల ప్రకారం కొడుకుల పెళ్ళిళ్ళు కట్నం తీసుకోకుండానే చేయాలని అనుకుంటున్నారు.

"నాన్నా! సుందరం పేరుకేకాదు మనిషి కూడా చాలా అందంగా వుంటాడు. బి. టెక్. పాసై ఇక్కడే ఉద్యోగం చేస్తున్నాడు. నెలకు పన్నెండు వందలకు మించి జీతం.




వాళ్ళు బాగా పరిచయం ఉంది. ఈ సంబంధం అయితే చెల్లి సుఖపడుతుంది'' అంటూ రామం కాన్పూరు నుంచి ఉత్తరం రాసాడు. కొడుకు ఉత్తరం చూసినమీదట శర్మగారు వత్సల పెళ్ళి విషయం తీవ్రంగా ఆలోచించారు. వసుంధరకు ఏనాటినుంచో కూతురు పెళ్ళి చేయాలన్న ఆలోచన వుంది. వత్సలతో కూడా సంప్రదించిన మీదట శర్మగారు కొడుకు ఇచ్చిన ఎడ్రసు ప్రకారం సుందరం తండ్రితో మాట్లాడటానికి విశాఖపట్నం వెళ్ళారు. అక్కడ రెండు రోజులుండి వారి వంశం గుణం వగైరా బోగట్టాలను స్వయంగా సేకరించి 'ఈ సంబంధం అన్నివిధాలా అనుకూలమైనది' అని అనిపిస్తే సుందరం తండ్రితో మాట్లాడారు.

ఆ ప్రయత్న ఫలితమే ఈనాటి పెళ్ళి చూపులు.

పెళ్ళివారు వచ్చేసమయం ఆసన్నమౌతూంటే వసుంధరకు కలవరం అధికం కాసాగింది.

'ఏమో! వాళ్ళకుపిల్ల నచ్చుతుందోలేదో?'

అంతలోనే ధైర్యం తెచ్చుకొని 'నా వెర్రి గాని, అమ్మాయిలో వేలెత్తి చూపడానికి ఏంలోపం ఉంది? అనవసరంగా నేను ఖంగారు పడుతున్నాను' అనుకుంది.

శర్మగారి పరిస్థితి యిందుకు విరుద్ధంగా లేదు. 'బి. ఇక్. పాసయ్యాడు. కంపెనీలో మంచి ఉద్యోగం. తీరా వాళ్ళు పాతికవేలు అడుగుతే తను ఇవ్వగలడా?'

'అబ్బే! అంతకట్నం అడిగేవాళ్ళైతే రామం ఈ సంబంధం గురించి రాస్తాడా? వాడికి స్నేహితుడు. తప్పకుండా ఈ సంబంధం చేసుకుంటారు' అని శర్మగారు తలపోసుకున్నారు.

సరిగ్గా అనుకున్న టైముకి సుందరం— అతని తల్లి దండ్రి, అక్కా వచ్చారు. కొంతసేపు లోకాభి రామాయణం ముచ్చటించుకున్న తరువాత వసుంధర కుమార్తెను తీసుకు వచ్చింది.

తల దించుకొని వచ్చిన ఆమెను సుందరం చూడలేకపోయాడు. తల్లి అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్తూ ఆమె తల ఎత్తింది అదే సమయంలో వత్సలా సుందరంలు ఒకరినొకరు చూసుకున్నారు

'ఈమెను ఎక్కడో చూసినట్లుందే' అనుకున్నాడు సుందరం. ఆ తలంపు రాగానే సుందరం చెంప మీద చెళ్ళుమన్నట్లు భ్రాంతి కలిగింది. అప్రయత్నంగా చెంప తడుము కున్నాడు. అంతే! అతనికక్కడ పెళ్ళిచూపుల కోసం వచ్చానన్న తలంపు మాయమైంది.

వత్సల కూడా సుందరాన్ని చూడగానే, ఎవరా? ఎక్కడ చూసాను? అనుకుంది. అయితే ఆమెకు ఒకంతట గుర్తురాలేదు. పైగా సుందరం తల్లి అక్కల ప్రశ్నల పరంపరలు.

సుందరంమాత్రం శిలాప్రతిమ అయ్యాడు. అతడి మనోఫలకం మీద ఆరుసంవత్సరాల క్రిందటి సంఘటన కనుపించింది.

* * *

ప్రాక్టికల్ క్లాసు అయిపోయిన తరువాత కాలేజి నుంచి వస్తున్నాడు. అప్పటికే సంధ్య చీకట్లు అలముకున్నాయి. రోడ్డు నిర్మానుష్యం అయ్యింది. ఒంటరిగా నడుస్తూవుంటే తన ముందు ఒక వాలుజడ అమ్మాయి వెళ్తూ కనుపించింది. స్వతహాగా సత్ప్రవర్తన కలవాడైనా అతనిలో ఒక చిలిపి కోరిక కలిగింది. ఆ అమ్మాయి ఆకర్షణకు అతను విచలితుడయ్యాడు. మనసును అదుపులో పెట్టుకోవడం అతనికి సాధ్యంకాలేదు.

రెండడుగులు గబగబా వేసి ఆమెను కలుసుకున్నాడు రోడ్డుమీద వారిద్దరు తప్ప మరో మనిషి లేదు. సంధ్యవెలుగులో ఆకు పచ్చ చీర కట్టుకున్న ఆమె వనకన్యలా వుంది. ఆమె పక్కగా నడుస్తూ ఆమెను ఏమో చెయ్యాలన్న తపన, అతని మనస్సు ఉరకలు వెయ్యసాగింది. మంచీ చెడూ విచక్షణ అతనిలో లోపించింది.

తన పక్కనే అడుగులో అడుగు వేస్తూ అదోలా చూస్తున్న అతడిని చూస్తూవుంటే ఆ పిల్ల ఆందోళనతో మరింత వడివడిగా నడవసాగింది.

అది నడకా?... పరుగు!

"ఎందుకా పరుగు? నిన్నేం కొరుక్కుతినేయను. మెల్లగా నడు" అన్నాడు.

అయినా ఆమె వేగం తగ్గించలేదు.

"నిన్ను నేను ప్రేమిస్తున్నాను. నన్ను పెళ్ళి చేసుకుంటావా?" చొరవగా అంటూ ఆమె జడ పుచ్చుకున్నాడు.

ఆమె వుక్కిరి బిక్కిరైంది. కనుచూపు మేరలో తనను ఆదుకునే వారు లేరు. ఆమెలో మొండి ధైర్యం వచ్చింది. తనను తనే రక్షించుకోవాలి. కాలి చెప్పుతీసి అతని చెంప మీద చెళ్ళుమని కొట్టింది.

అతడు ఈ హఠాత్పరిణామానికి ఆశ్చర్యపోయాడు. చెంపమీద బలంగా తగిలిన దెబ్బకు తల తిరిగినట్లైంది. ఆ దెబ్బ నుంచి తేరుకుని చూసే సరికి ఆ యువతి మాయమైంది.

'ఛీ! తను పశువులా ప్రవర్తించాడు!' అని ఆ తరువాత అతడు బాధపడ్డాడు. తననుతను నిందించుకున్నాడు.

* * *

ఆ పిల్లే ఈ వత్సల!

ఆ సంగతి తనకు తెలిసివుంటే ఈ పెళ్ళి చూపులకు వచ్చేవాడా? ఛీ! ఎంత పొరపాటు జరిగిపోయింది. కనీసం ముందుగా ఫొటో చూసి వుండవలసింది.

అప్పటికే సుందరం తల్లి పెళ్ళికూతుర్ని చాలా ప్రశ్నలు వేసి తనకు కావలసిన సమాచారం రాబట్టుకుంది. ఆమెకు వత్సల బాగా నచ్చింది. సుందరం అక్కకు, తండ్రికి కూడా నచ్చింది వత్సల. ఆ భావం వారి ముఖాలలో స్పష్టంగా గోచరించింది.

'ఎందుకు నమ్మకోరు?' అనుకున్నారు తృప్తిగా శర్మగారు

వసుంధర కుమార్తెను లోపలికి తీసుకుపోయింది.

# ఔన్నత్యం

"సుందరం! నీ అభిప్రాయం చెప్పు" అన్నాడు అతని తండ్రి

"నచ్చకపోవడానికేముంది? నాన్నా! ఈ సంబంధం అన్నివిధాలా బాగుంది" అంది సుందరం అక్క.

"ఆ ముక్క వాడి నోట వినాలి" అన్నారు అతను.

పరీక్షా ఫలితాలు తెలిసేవేళ ప్రతీవిద్యార్థిలోనూ కలవరం సహజమే! చివరకు మంచి మార్కులతో పాసవుతాం అనుకున్నవారూ గాబరాపడతారు. ఆ తంతు శర్మగారి వంతైంది. ఏమని సమాధానం నస్తుందో!?

"నాన్నగారూ! నేను కొంచెం ఆలోచించుకోవాలి. మనం ఇంటికి వెళ్ళిన తరువాత నేను మీకు చెప్తాను" అన్నాడు రహస్యంగా

సుందరానికి వత్సల నచ్చినమాట నిజమే! అయితే లోగడ ఆమెను తను అల్లరి చేయబోయాడు బహుశా ఆమే తనను గుర్తుపట్టే వుంటుంది ఇప్పుడా పిల్లను చేసుకుంటే జీవితం దుర్భరం కాదా? అతని హృదయ లోలకం వూగులాడుతున్నది. ఏదీ నిశ్చయించుకోలేని స్థితి.

"సుందరం! శర్మగారికి, నేను మాట ఇచ్చాను, నచ్చినదీ నచ్చనిదీ యిక్కడే యిప్పుడే చెప్తానని" అన్నారు.

సుందరం గత్యంతరంలేక ఒక నిర్ణయానికి వచ్చాడు. ఆమెను చేసుకోవడం వలన కీడేకాని లాభం వుండదు. ఆనాటి సంఘటన వలన వత్సలకు తన పట్ల సదభిప్రాయం వుండదు. ఇద్దరి జీవితాలు నాశనమౌతాయి.

"నాకు అమ్మాయి నచ్చలేదు" అన్నాడు తటాలున లేస్తూ.

అతని సమాధానం శర్మగారికే కాదు సుందరం తల్లిదండ్రులను కూడా ఆశ్చర్యపరిచింది.

"క్షమించండి శర్మగారు! అబ్బాయికి ఇష్టంలేని పెళ్ళి నేను చేయలేను" అన్నాడు సుందరం తండ్రి.

ఈ విచిత్ర పరిణామంతో వత్సలకు బాధ కలిగింది తను నచ్చలేదట!? తనలో ఏ లోపం ఉంది? నివరీ సుందరం? ఎక్కడ చూసాను?

* * *

సుందరం కాన్పూరు చేరుకున్న తరువాత రామం ఒకనాడు అతని గదికి వచ్చాడు.

"సుందరం! మీకు వత్సల నచ్చలేదన్న విషయం నాన్నగారు రాసారు కారణం అడగను అయితే ఆ కారణంగా మన స్నేహం దెబ్బతినరాదు." అన్నాడు కుర్చీలో కూర్చుంటూ.

"రామం! అయామ్ వెరీసారీ! మీరంతా డిసప్పాయింట్ అయివుంటారు. నాకు నచ్చలేదంటే అందుకు మీ వత్సల లోపం ఎంత మాత్రం కాదు." అన్నాడు సుందరం

"సుందరం! మీరు మా చెల్లెల్ని అంగీకరించలేకపోయారంటే అందుకు వేరే ప్రబలమైన కారణం ఉంటుంది. అది నాచెల్లెలన్న అభిమానంతో కాకపోయినా నచ్చకపోవడానికి ఆమెలో ఎలాంటి లోపాలూ లేవు. థ్యాంక్సు! మీరూ ఆమెలో ఏ లోపం లేదు అని అంగీకరించారు" అన్నాడు

సుందరం జవాబివ్వలేదు.

"సుందరం! వత్సల కూడా నాకొక వుత్తరం రాసింది. అందులో కొంత పోర్షను పెళ్ళిచూపులకు సంబంధించింది అది

రావి శ్రీమన్నారాయణ, M.A., అసాధారణ నవల...
యువరాజు ఇప్పుడు కేవలం రు. 18/- మాత్రమే!
ముందుగా 10 రూ॥ M.O. చేస్తే.. 8 రూ॥కు V.P.గా పంపిస్తాము.
VARALAKSHMI PUBLICATIONS
11-2nd St., Dr.B.N. Reddy Road,
T. Nagar, MADRAS-600 017.




# పిలవని పేరంటం

యువతీమణులు నోములు నోచుకొన్నప్పుడు పేరంటానికి ముత్తయిదువలను పిలవడం సంప్రదాయం. పిలిచినవారే కాకుండా పిలవనివారు కూడా వచ్చినట్లయితే తగిన విధంగా వారిని గౌరవించడం జరగదు. అప్పుడు వారు చిన్నబుచ్చుకుని తమ తప్పు గ్రహిస్తారు. మర్యాద కాపాడుకో దలిస్తే పిలవని పేరంటానికి పోకూడదు. "పిలవని పేరంటం" ఒక సామెతగా తయారయింది.

వివాహాది శుభకార్యాలు జరిగినప్పుడు పిలవనివారు కూడా వచ్చి విందు ఆరగించి పోవడం ఉన్నది. ఆ వచ్చినవారు వరుని పక్షంవారేమో అని వధువు పక్షంవారూ, పెళ్ళికుమార్తె పక్షంవారేమో అని వరుని పక్షంవారూ భావించి ఉపేక్ష వహిస్తారు. యథార్థం తెలిస్తే— ఏ పక్షంవారూ కారని తెలిస్తే మాత్రం మర్యాద దక్కదు అందువల్ల విందు ఆరగించేవారికి జంకు ఉండనే ఉంటుంది అప్పుడు తోస్తుంది ఆ వ్యక్తికి— పిలవకుండా ఏ శుభకార్యానికీ పోకూడదని.

వివాహాదులు వ్యక్తులకు సంబంధించినవి. వారివారి బంధుమిత్రులు మాత్రం వాటికి వెళ్తారు ఇతర వ్యక్తులకు ఆ శుభకార్యాలతో సంబంధం లేదు కాని జన సామాన్యానికి సంబంధించిన ఉత్సవాలలో అందరూ పాల్గొంటారు, దానికి ఒకరి పిలుపు అవసరం లేదు. "ఎందుకు వచ్చావు?" అని ఎవ్వరూ ప్రశ్నించలేరు "దేవుని పెళ్ళికి అందరూ పెద్దలే!" అనే నానుడి దీనిని అనుసరించే వచ్చింది.

పూర్వ కాలంలో యజ్ఞ యాగాదులు ప్రత్యేక వ్యక్తులే చేసినా దానికి- పిలవక పోయినా అందరూ వెళ్లేవారు అది తప్పు కాదు. ఏమంటే అవి జన సామాన్యానికి సంబంధించినవి. ప్రజాక్షేమాన్నీ దేశక్షేమాన్నీ కోరి జరిపేవి. "పిలవకుండా వెళ్ళవచ్చునా?" అని సందేహపడనక్కరలేదు వెళ్తే మర్యాదకు లోపం ఉండదు అందువల్లనే పెద్దలు ఇలా అన్నారు—

"అనాహూతో ఽధ్వరంగచ్ఛేత్, దాహూతః శుభకర్మణి" అంటే "యజ్ఞానికి పిలవకుండా వెళ్ళాలి శుభకర్మకు పిలిస్తేనే వెళ్ళాలి" అని అర్థం. ఇప్పట్లో అధ్వర మంటే ప్రజా సామాన్యానికి సంబంధించిన కార్యమ్మని గ్రహించాలి.

రాసినది మీకు వినిపించాలని వచ్చాను. అభ్యంతరమా ?"

సుందరం తనకేలాంటి అభ్యంతరం లేదంటు తల ఊపాడు.

"నాకే స్వభావం మైనంలాంటిది. అది కరిగి మెత్తగా వుంటుంది. పరిస్థితుల ప్రభావం వలన ఘనీభవించి కఠినంగానూ వుంటుంది. నీ స్నేహితుడు అనబడే సుందరం నన్ను చూసి నవ్వలేదు అని సమాధానం చెప్పినట్లు నాన్నగారు నీకు రాసే వుంటారు. ఎందుకు నవ్వలేదో ఆ కారణాలు అడగడం సమంజసం కాదు లోకోభిన్నరుచి అంటారు. అతడు తన కాబోయే భార్య యిలా వుండాలి అనే ఒక నిర్ణయం తీసుకొని వుండవచ్చు. ఆ మేరకు అతను నాలో ఊహించిన అమ్మాయి లక్షణాలు కనిపించకపోవచ్చు. ఇది ఒక కారణం కావచ్చును కదా ?

## ఔన్నత్యం

కాని అన్నయ్యా! నేను ఆ విషయంలో ఏకీభవించలేకపోతున్నాను. అతనికి నేను నచ్చలేదంటే అందుకు మరేదో బలవత్తరమైన కారణం వుండాలి

సుందరంగారిని చూడగానే 'ఇతన్ని ఎక్కడో చూసాను' అన్న భ్రాంతి కలిగింది. అతడు నన్ను చూస్తూనే అప్రయత్నంగా అలానే తలపోసుకున్నట్లు పసిగట్టాను. అతన్ని ఎక్కడ ఎప్పుడు చూసాను అనే విషయం నాకు ఒకంతట తట్టలేదు. అయితే మస్తిష్కంలో ఆ ప్రశ్న మిగిలిపోయింది. రోజులు గడుస్తున్నా ఆ ప్రశ్న మాటిమాటికి నన్ను వెంటాడుతూనే వుంది.

అతను నన్ను చూడగానే అప్రయత్నంగా చెంపను తడుముకున్నారు. నాకు ఒక సంఘటన గుర్తుకొచ్చింది. కొన్ని సంవత్సరాల క్రితం నేను హైస్కూలు నుంచి వస్తూ వుంటే ఒక కుర్రవాడు నన్ను అల్లరి చేయబోయాడు. ఒంటరి ఆడదాన్ని భయంవేసింది. వెంటనే కాలి చెప్పుతో అతని చెంపమీద పెడేలుమని కొట్టి పారిపోయాను. అతనే బహుశా ఈ సుందరం. ఆ సంఘటన అప్పుడే మరచిపోయాను. కారణం తిరిగి అతడి దర్శనం కాకపోవడమే. సుందరం ఆనాడు చేసిన పనికి నేను తప్పుపట్టలేదు. పాలపొంగులాంటి ఆ వయస్సులో ఎలా ప్రవర్తిస్తున్నామో మనకే తెలియదు. పురుషులలో చిలిపితనం వుంటుంది. బహుశా నాచేత దెబ్బతిన్న అతనిలో పరివర్తన కలిగివుంటుంది. నామీద పగ, ద్వేషం అతనికి లేవు. అవి వుంటే ఆ తరువాత నన్ను తిరిగి అల్లరిపెట్టే ప్రయత్నం చేయలేదు. నాకు

**POLYTECHNIC TUTORIALS**
**Nehrunagar, GUDUR 524101.**

DIPLOMO లేనందున ప్రమోషనులు లేక వివిధ పారిశ్రామిక సంస్థలలో, ఇతర ఇంజనీరింగు Departments లలో పనిచేయు ఉద్యోగస్తులకు

ఏ పాలిటెక్నిక్‌లలో చదవకుండా ప్రైవేటుగా Department of Technical Education వారిచే ఇవ్వబడు L.C.E, L.E.E, L.M.E and L.Tel. Com.E లలో Diplomo పొందుటకు అపూర్వ అవకాశము కలదు. వివరములకు, Prospectus కు మరియు అప్లికేషను ఫారముకు Rs 5/- నేరుగాగాని, M.O. ద్వారాగాని పంపి పొందండి.

**PRINCIPAL**




* ఒక లీటరు పెట్రోలుకు 78 కి.మీ. వచ్చును.
* ఇరువురు కలిసి సుఖంగా ప్రయాణించవచ్చు
* 3 స్పీడు గేర్లు 50 సి.సి. ఇంజను * అనుభవజ్ఞులైన వారిచే అమ్మకం తర్వాత మూడుసార్లు ఉచిత సర్వీసు
* భారతదేశంలో అతి తక్కువ ధరలో కుటుంబానికి మిని మోటారుసైకిల్ * ఇప్పటివరకు అన్ని అమ్మకాల్ని అధిగమించింది.

రెడీ స్టాకు లభించును. సులభ వాయిదా పద్ధతిలో కూడా లభించును.

డిస్ట్రిబ్యూటర్స్:— Ph:61193

**ప్రసాద్ ఆటో ఎంటర్ ప్రైజెస్**

కాంగ్రెస్ ఆఫీస్ రోడ్-విజయవాడ-2.

## ఔన్నత్యం

అతనిమీద ఎలాంటి దురభిప్రాయం లేదు. నాన్నా అమ్మా ఈ సంబంధం తప్పిపోవడంతో చాలా కృశించిపోయారు ఆ సంఘటననే గుర్తుంచుకొని అతడు నిరాకరిస్తే అది సమంజసం కాదు. స్త్రీది వస్తుతః క్షమాగుణం. నేను వారిని చెడుగా వూహించుకోలేదు. ఈ కారణంగా నన్ను చేసుకోవడానికి అతను భయపడుతున్నారంటే అది కేవలం ఒక భ్రాంతి. సుందరంగార్కి నా మనోగత భావాలను తెలియజేయి."

సుందరం రామం చదివిన లేఖలో అంశాలు విన్నాడు.

"సుందరం! మా చెల్లెలు వూహించినట్లు ఆ సంఘటన కారణంగానేనా ఆమె నచ్చలేదు అన్నావు? నిజమే! ఒకనాడు చెప్పుతో కొట్టిన అమ్మాయిని పెళ్ళి చేసుకుంటే ముందు ముందు ఎలాంటి విషపరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందో అని జంకావు. అంతేనా ?"

"రామం! నీ చెల్లెలి అంచనా నూటికి నూరుపాళ్ళు నిజం. మీ వత్సల నాకు మనస్ఫూర్తిగా నచ్చింది అయితే నేనానాడు ఆమెను అల్లరి చేయబోయాను. ఆమె పట్ల చాలా క్రూరంగా ప్రవర్తించాను. ఆమె ముఖం చూడడానికే నాకు చెల్లలేదు. అందుకే నచ్చలేదని స్పష్టంగా చెప్పాను. సారీ! రామం! నన్ను క్షమించు."

"సుందరం! వత్సల ఎంత నిశితంగా ఆలోచిస్తోంది! ఆ తరువాత ఏం రాసిందో చదవనా ?"

"… …"

"అన్నయ్యా! వారికీవిషయం తెలియడం అవసరం. నాలో వారి పట్ల ఎలాంటి హీన భావం లేదు. నాకు సుందరం మనస్ఫూర్తిగా నచ్చారు. వారికి ఎలాంటి అనుమానాలు లేకుంటే వారిని చేసుకుందికి నేను సిద్ధమే."

"సుందరం! ఇప్పుడు నీ అభిప్రాయం కావాలి."

"రామం! వత్సలలో ఇంతటి 'ఔన్నత్యం' వుంటే ఆమెను చేజార్చుకునే మూర్ఖుడిని కాను" అన్నాడు సంతోషంగా.

రామం సంతోషంగా సుందరంతో కరచాలనం చేశాడు.